

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,16 నవంబర్ 2025

8 పేజీలు


## మధ్యాహ్నం భోజనం నాణ్యత పరిశీలించాకే

# విద్యార్థులకు పెట్టాలి





**- ఉపాధ్యాయులు నాణ్యత విషయంలో రాజీ పడొద్దు - తరచూ ఆకస్మిక తనిఖీలు : పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు**

**ఏలూరు,మేజర్న్యూస్ :**ప్రభుత్వపాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఉపాధ్యాయులు పరిశీలించిన తరవాతే విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విద్యాశాఖాధికారులను ఆదేశించారు. స్థానిక అశోక్ నగర్లోని కె.పి.డి.టి హైస్కూల్ని శనివారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనంనాణ్యత,విద్యాబోధనల స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి కలెక్టర్, డీఈఓ సహపంక్తి భోజనం చేశారు.
ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యతవిషయంలోఏజెన్సీ వారు, ఉపాధ్యాయులు ఎటువంటి రాజీపడవద్దన్నారు. విద్యార్థులు,వారితల్లితండ్రుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం రుచి, శుచి తప్పనిసరిగా ఉండేలా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు.కె.పి.డిటి హైస్కూల్లో భోజనంనాణ్యతను విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.కొంతమంది విద్యార్థులు ఇంటి వద్ద నుండి బాక్స్లలో భోజనాన్నితీసుకురావడంపై కలెక్టర్ వారిని పిలిచి అందుకుగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి,నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను సమస్యలను గురించి కలెక్టర్ అడుగగా, పాఠశాలలో ఫ్యాన్లు తక్కువగా ఉన్నాయని,విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫ్యాన్లు ఏర్పాటుచేయాలని విద్యార్థులు కోరారు. ఈవిషయంపై వెంటనే

- తరువాయి 2లో..

# కొల్లేరుపై ఎందుకీ జాప్యం ?

**- సుప్రీం సాధికార కమిటీ కోరినా ఇంతేనా ?**

**- సమన్వయ లోపమే కారణమా ?- కాంటూరు హద్దులు తెలితేనే సమస్యలకు చెక్ !**



**ఏలూరు,సూర్య ప్రతినిధి :** కొల్లేరు విషయంలో ఏంజరుగుతోంది.. సాధికార కమిటీ ఆదేశించినా నివేదికల సమర్పణ లో జాప్యం ఎందుకు, సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎందుకు ఉండటం లేదు, అసలు ఎన్నాళ్లకు కొల్లేరు వ్యవహారం కొలిక్కి వస్తుందిఇలాంటి ప్రశ్నలకు సమాధానం సస్పెన్సుగా మారింది.కొల్లేరు అంశంలో మొదటి నుంచి ఇలాంటి పరిస్థితి ఉంది. కొల్లేరు కాంటూర్ సరిహద్దు లను గుర్తించాలని, అలాగే కొల్లేరుపై తాము అడిగిన నివేదికలని పంపడంలో జరుగుతున్న జాప్యంపై ఇప్పటికే సాధికార కమిటీ సీరియస్గా ఉన్నట్టు చెపుతున్నారు.వాస్తవానికి కొల్లేరు అంశంలో సాధికార కమిటీఇంతకుముందు సరస్సు పరివాహకంలో పర్యటించింది. స్థానికుల అభిప్రాయం అడిగి తెలుసుకుంది.అలాగే ఇంతకు ముందు నుంచి తాము కోరుకున్నట్టుగా కాంటూరుపరిధి గుర్తించాలని అత్యధికులు కోరారు. కాంటూరు సరిహద్దులు ఖరారు అయితే కొల్లేరులో అసలు సమస్య తీరినట్టే. కొల్లేరు ఆపరేషన్ పూర్తిఅయిన తరువాత మిగులు భూములు తమకు దక్కుతాయని పేదలు ఆశలు పెంచుకున్నారు. దీనికి అనుగుణంగా అసెంబ్లీ లోను ఇంతకుముందు కాంటూర్- 3నుంచి కాంటూరు -5పెంచాలని తీర్మానం చేశారు. దీనికి తోడు జిరాయితీ భూముల విషయలోనూ ఇంకా సమస్య తీరలేదు.ఈ లోపు తాము ఆశించినట్టుగా కాంటూరు హద్దులను గుర్తించడమే కాకుండా మిగిలిన నివేదికలు కోసం సాధికార కమిటీ ఎదురు చూడాల్సి వస్తోంది.

**- ఎందుకీ జాప్యం -**కొల్లేరు విషయంలో సాధికార కమిటి కోరిందే తడవుగా నివేదికలు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు సైతం గడచిన ఆరు నెలల వ్యవధిలో రెండు సార్లు అధికారులుతో సమీక్ష జరిపారు. జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. సాధికార కమిటీ

- తరువాయి 2లో..

## మద్దిని దర్శించుకున్న తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్:** మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంకు శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దంపతులు స్వామివారి దర్శనంకు విచ్చేశారు.

వీరికి ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఆర్‌వి చందన ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు.అనంతరం ఆలయ ముఖ మండపం నందు వేద ఆశీర్వచనం గావించి, శ్రీస్వామి వారి చిత్రపటం, శేషవస్త్రాలు బహుకరించారు.

# చదువుతో పాటు, క్రీడల్లో కూడా రాణించాలి

**- అండర్ 14,17 ఆర్చరీ పోటీల్లో పతకాలు సాధించిన ప.గో. జిల్లా విద్యార్థులు**

**- అభినందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం,మేజర్న్యూస్ :** భీమవరం కలెక్టరేట్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని శనివారం స్కూల్ గేమ్స్ అండర్ 14,17 విభాగాల్లో ఆర్చరీ పోటీల నందు రాష్ట్రస్థాయిలో బంగారు, వెండి పథకాలను సాధించిన క్రీడాకారులు కలవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆర్చరీలో పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ, రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ సత్తా చాటాలన్నారు.విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలకు కూడా కొంత సమయాన్ని కేటాయించాలని అన్నారు. క్రీడలలో రాణిస్తే మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందించుకోవచ్చు అని,చదువులో కూడా చురుగ్గా ఉంటారని తెలిపారు. క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి వారికి ఇష్టమైన ఏదో ఒక ఆటను ఎంచుకొని గెలుపు లక్ష్యంగా సాధన చేయాలని అన్నారు. స్కూల్ గేమ్స్ అండర్ 17 విభాగంలో ఎం.సుహాస్, ఎం.సూర్య హంసిని బంగారు పథకాలను సాధించారు. వి.స్ఫూర్తి, హంసిని వెండి పథకాలను సాధించడం జరిగింది. సబ్ జూనియర్ విభాగంలో సుహాస్ బంగారు పథకాన్ని, కనిష్క్ వెండి పథకాన్ని సాధించడం జరిగింది.స్కూల్ గేమ్స్లో పథకాలు సాధించిన వారు వారణాసిలో జరిగే 69వ నేషనల్ గేమ్స్ లో పాల్గొననున్నారు.అలాగే సబ్ జూనియర్స్ విభాగంలో పథకాలు సాధించిన వారు అరుణాచల్ ప్రదేశ్లో ఈనెల 23 నుండి 30వరకు జరిగే నేషనల్స్లో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి

- తరువాయి 2లో..

## మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా యు.రవిచంద్ర బాధ్యతలు స్వీకారం





**ఏలూరు,మేజర్న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా యు.రవిచంద్ర శనివారం బాధ్యతల స్వీకరించారు.మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ శాఖ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.మహిళలు ,బాలికల రక్షణ, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, మహిళలపై జరిగే నేరాల విషయంలో వేగవంతమైన, పారదర్శకమైన విచారణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ఫిర్యాదుదారునికి సమర్థవంతంగా,సానుకూలంగా న్యాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పోలీస్ స్టేషన్లు, మహిళా కౌన్సిలింగ్ సెంటర్లు ,ఇతర మహిళా రక్షణ విభాగాలతో పూర్తి సమన్వయంతో

- తరువాయి 2లో..

# నేడు జరిగే హిందూ వన విహార్‌కు భారీ ఏర్పాట్లు





**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం కలెక్టర్ కార్యాలయం వద్ద గల పకృతి ఆశ్రమం తోట నందు హిందూ వనవిహార్‌కు భారీ ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయి.ఇందుకోసం తాత్కాలిక రహదారులను సహితం నిర్మించడం విశేషం.ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలియజేశారు. ఉదయం 9 గంటలకు గోపూజ అనంతరం కార్తీక దామోదర్ పూజ,పెద్దల మార్గదర్శనం ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా పలు సాంస్కృతిక,వినోద కార్యక్రమములు,బాల బాలికలకు వివిధ ఆటల పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గత మూడేళ్లగా ఇక్కడ హిందూ వనవిహార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు కులాలకు అతీతంగా పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు ముగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య తపోవనం శివకేశవ పీఠం సంస్థాపకులు మాతా శివానంద సరస్వతి అనుగ్రహ భాషణం చేస్తారని, అదే విధంగా ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రాంత ప్రచారక్ విజయాదిత్య ప్రధాన వక్తగా ప్రసంగిస్తారని నిర్వాహకులు తెలియజేశారు.

# చిత్ర లేఖణం పోటీలో మొదటి బహుమతి సాధించిన తెల్లం భువన

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయిలో జరిగిన చిత్రలేఖణం పోటీలో మొదటి బహుమతి సాధించిన ఏడవ తరగతి విద్యార్థి తెల్లం భువన గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు భార్గవి చే బహుమతి అందుకున్నారు. ధర్తీ అబ భగవాన్ బిర్సాముండా 150వ జయంతి గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2025 విశాఖపట్నంలో నిర్వహించినట్లు ఐటీడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు. విశాఖపట్నంలో ఉన్న ఆయన శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బుట్టాయి గూడెంలోని ఏకలవ్య మోడల్ స్కూల్లో 7వ తరగతి చదువుతున్న తెల్లం భూమన రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీల్లో మొదటి బహుమతి సాధించినట్లు తెలిపారు.తెల్లం భూమనను ఐటీడీఏ పీవో రాములు నాయక్,డిప్యూటీ డైరెక్టర్ జనార్ధన్ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.



## నేడు దేవులపల్లిలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ రోడ్డు పనులకు శంకుస్థాపన



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** చింత లపూడి నియోజకవర్గం లోని రోడ్లకు మహర్దశ ఆదివారం నుండి ప్రారంభమ వుతోంది. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు అన్నిటికీ పనులు ప్రారంభ మవుతు న్నాయి. ఉదయం 11 గంటలకు మండల ంలోని పుట్లగట్లగూడెం నుంచి ఆదమిల్లి వరకు 6 కిలోమీటర్ల మేర వేసే ఆర్ అండ్ బి రోడ్లకు దేవులపల్లిలో ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గుర్తుతెలియని వాహనం ఢీకొని వలస కూలీ మృతి చెందాడు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వల్లి కృష్ణమూర్తి (40) అనే వ్యక్తి పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో కూలి పనుల నిమిత్తం జట్టుతో కలిపి వచ్చాడు. అతను జట్టు నుండి విడిపోయి విడిగా కూలి పనులు చేసుకుంటున్నాడు. డివైడర్ పక్కనే అతను నిద్రిస్తూ ఉండగా శనివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. పెదపాడు ఎస్ఐ శారద సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బంధువులకు సమాచారం ఇచ్చారు.

# ఆప్రో ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు



**కామవరపుకోట,మేజర్‌న్యూస్ :** మాండలేజ్ కంపెనీ ఆర్థిక సహకారంతో కోకో లైఫ్ సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆప్రో (యాక్షన్ ఫర్ ఫుడ్ ప్రొడక్షన్) సంస్థ వారిచే జాతీయ బాలల దినోత్సవ వేడుకలు రావికంపాడు గ్రామం స్థానిక జడ్పీ హైస్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.భీమరాజు విచ్చేసి మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని నెహ్రూ పుట్టినరోజును నవంబర్ 14 తేదీన దేశమంతటా బాలల దినోత్సవంగా జరుపుకుంటామని, నేటి బాలలే రేపటి పౌరులుగా ఉండడానికి నాడు నెహ్రూ కన్న కలలను విద్యార్థిని, విద్యార్థులు సహకారం చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బేతిన.శీను,ఏరియా మాండలేజ్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ దేవుడు,ఆప్రో సంస్థ ప్రాజెక్టు మేనేజర్ పి.విజయ ప్రసాద్,కో-ఆర్డినేటర్ ఎం.నాగరాజు,ఏరియా ఫీల్డ్ ట్రైనర్స్ యర్రా.రాజేష్, నిస్సి జోయల్, అశోక్, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం నాణ్యత పరిశీలించాకే విద్యార్థులకు పెట్టాలి

మొదటిపేజీ తరువాయి

చర్యలు తీసుకోవాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు.

**– విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

-పాఠశాల తనిఖీలో భాగంగా 8వ తరగతిలో విద్యార్థినులను కలెక్టర్‌కొన్ని ప్రశ్నలు వేశారు. ఇంగ్లీష్ పాఠ్యాంశాన్ని చదవవలసిందిగాకలెక్టర్ విద్యార్థిను లను కోరగా, చదవ లేకపోవడం, ఉపాధ్యాయులను ప్రశ్నించగా వారుకూడా సక్రమ ంగా జవాబు ఇవ్వక పోవడంపై కలెక్టర్ ఉపాధ్యాయులపై ఆగ్ర హం వ్యక్తం చేశారు.విద్యార్థులను వారి చదివే తరగతికి తగ్గట్టుగా విద్యా సామర్థ్యాలను కలిగిఉండాలని,వారికి ఆవిధం గా విద్యా బోధన అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ,ఎంఈఓ వి.అరుణ్ కుమార్,పాఠశాల ఇంచార్జ్ ప్రధానో ధ్యాయుడు నాగముణేశ్వరరావు, ఉపాధ్యాయులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## కొల్లేరుపై ఎందుకీ జాప్యం ?

మొదటిపేజీ తరువాయి

పర్యటిస్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఆఖరికి కొల్లేరు పరివాహకంలో ఉన్న ఎమ్మెల్యేలును తాను జరిపే సమీక్ష సమావేశం లో ఉండేలా చూసారు. ఇంకోవైపు అటవీ, వ్యవసాయం, ఇరిగేషన్ శాఖలు కొల్లేరులో వాస్తవ స్థితి గతులపై నివేదికలు ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటిదాకా అదిజరగలేదు. ఆయా శాఖలలో సిబ్బంది కొరత ఉండటం ప్రధాన కారణమైతే ఇంకోవైపు వరుస వర్షాలు, రైతులు ఇబ్బంది పడటంతో దీనిపై దృష్టి పెట్టలేకపోయారు.

అయినా రాష్ట్ర ఉన్నతధికారులు మరోసారి అప్రమత్తం అయ్యారు. కొల్లేరు అభయారణ్యం సరిహద్దులు గుర్తించి నివేదిక ఇవ్వాలిసిఉన్నా జాప్యం జరగటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వాస్తవానికి లిడార్ సర్వే టెక్నాలజీ ద్వారా హద్దులను గుర్తించాలిసిందిగా కమిటీ జిల్లా లో పర్యటించి నప్పుడు సూచింది. అయినా సర్వే విషయంలో ఇంకా అనుకున్నది సాధించ లేకపోయారు.సాధ్యమైనంత త్వరగా ఈపని పూర్తి చేయండిఅని తాజాగా జిల్లా కేంద్రం లో అధికారిక సమీక్ష లో రాష్ట్ర అటవీ చీఫ్ ప్రిన్సిపల్ కన్సర్వేటర్ చలపతి రావు ఆదేశించారు. అలాగే జిరాయితీ, డి-ఫారం పట్టా భూములు విషయాన్ని ప్రస్తావించారు.

**ఇరిగేషన్ పైనే భారం?**

ఇప్పటికే అరకొర సిబ్బందితో సతమత మవుతున్న ఇరిగేషన్ శాఖకు ఇప్పుడు కొత్త చిక్కొచ్చింది. కొల్లేరు లో నీటి ప్రవాహం అనుగుణంగా కాంటూరు సరిహద్దు లు గుర్తించే బాధ్యత ఇరిగేషన్ దే.

ముందస్తు ఈ పని పూర్తి చేస్తే.. కొల్లేరు అభయారణ్యం సరిహద్దులు తెలతాయి. ఈ నేపథ్యంలో తగిన సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి. ఆ పరిస్థితి కనిపించడం లేదని భావిస్తున్నారు.

## చదువుతో పాటు, క్రీడల్లో కూడా రాణించాలి

మొదటిపేజీ తరువాయి

నూతక్కి మోహన్ దాస్,డీఈవోఇ.నారాయణ,జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కోచ్ జయలక్ష్మి,ఈ.సాహితీ, కమలకిషోర్, క్రీడాకారుల తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా యు.రవిచంద్ర బాధ్యతలు స్వీకారం

మొదటిపేజీ తరువాయి

పనిచేస్తూ,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మహిళా భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని,శక్తి టీం సభ్యులతో జిల్లాలోని అన్ని పాఠశాలలు కాలేజీలు వద్ద మహిళలు బాలికలపై ఆకతాయి వేధింపులకు గురిచేయకుండగా గస్తీను నిర్వహిస్తామని, డ్రోన్ కెమెరా ద్వారా ఆకతాయిల అసాంఘిక కార్యకలాపాల నివారణకు కృషి చేస్తానని తెలియచేశారు.

ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది ,ఇతర ఉన్నతాధికారులు యు.రవిచంద్రకి శు భాకాంక్షలు తెలిపారు.

# పుస్తకాలు కొత్త విషయాలు నేర్పుతాయి



నరసాపురం, మేజర్ న్యూస్ : ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాల యం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనకు శాస్త్రవేత్త సుబ్బారావు స్వాగతం పలుకగా డాక్టర్ సాంబమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. డాక్టర్ చిన్నమిల్లి శ్రీనివాసరావు పుస్తక పఠన ప్రాముఖ్యతను వివరించారు. మున్సిపల్ స్కూల్ హెచ్ఎం బాల కుమారి పాల్గొని పుస్తకాలు మీ నిజమైన మిత్రులు పుస్తకాలతో స్నేహం చేయాలన్నారు . అనంతరం మాదక ద్రవ్యాల గురించి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వ్యక్తిని బానిసగామార్చి చదువు ఉద్యోగం,కుటుంబం అన్నిటిని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తాయి .అందుకే వాటి దుష్ఫలితాలు పై అందరికీ అవగాహన అవసరం అని తెలియజేశారు. పత్రిక పఠనం పోటీ,న్యాయ నిర్ణేతలు టి కృష్ణవేణి రిటైర్డ్ తెలుగు పండిట్ డాక్టర్ ఆరేటి అమ్మాజీ..రీ.ప్రిన్సిపాల్. వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులతోపాటు బాబు శ్రీ భట్టిప్రోలు సత్యనారాయణ,సుధీర్ మోహన్, సూర్యం బాబు, సతీష్, ప్రవీణ్ ,జీవన్, మౌనిక, సునీత గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు. ఆదివారం గ్రంథాలయ ఉద్యమకారుల గూర్చిన ప్రసంగ సభ, క్విజ్ పోటీలు నిర్వహిస్తామని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కే జె ఎల్ ఎస్ కుమారి తెలిపారు.

## పుస్తక పఠనంతో విజ్ఞానం : ఎంపిపి చంటి రాజు



పాలకోడేరు,మేజర్ న్యూస్: పుస్తకాలు చదవటం వలన విజ్ఞానాన్ని పొందవచ్చునని ఎమ్ పి పి భూపతిరాజు సత్యనారాయణరాజు (చంటిరాజు) అన్నారు శనివారం రెండోవ రోజు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బాగంగా పాలకోడేరు శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కాలి సమయంలో గ్రంథాలయానికి వచ్చి పుస్తకపఠనం చేసినట్లయితే మంచి విజ్ఞానం కలుగుతుందని అన్నారు. గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివి ఎంతో మంది గొప్ప గొప్పవారు అయ్యారని తెలిపారు పుస్తకాలు చదవటం వలన విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరిగి విద్యలో రాణించగలరని అన్నారు.ఈ పుస్తక ప్రదర్శనలొ ఎమ్పిడిఓవి రెడ్డియ్య డిప్యూటీ ఎమ్పిడిఓ రాంప్రసాద్ ఎమ్ఈఓ నాగరాజు గ్రంథపాలకుడు జెవి కృష్ణమూర్తి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

- ఏ.ఎస్.పి సుస్మిత హెచ్చరిక




జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వ్యక్తులపై ఉక్కుపాదం మోపుతామ ని, వారిపై చర్యలు తీసుకుంటామని ఏ ఎస్ పి సుస్మిత హెచ్చరించారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో బ్రాందీ షాపు యజమానులు,ఎక్సైజ్ అధికారులు, పోలీసులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ బెల్టు షాపులు, రోడ్డు సైడ్ దాబాలతో మద్యం అమ్మకాలు నిషేధం అన్నారు. ఆమె పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.ఈ సమావేశంలో చింతలపూడి ఎక్సైజ్ సీఐ అశోక్,ఎస్ఐ అబ్దుల్ ఖలీల్, బ్రాందీ షాపుల లైసెన్స్ యజమానులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలి



భీమడోలు ,మేజర్ న్యూస్: డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఎక్సైజ్ శాఖ సిఐ.ఎస్.కళ్యాణి కోరారు. తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం గ్రంథ పాలకులు కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 58వ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట ఉమామ హేశ్వరరావు,సామాజిక కార్యకర్త మండే సుధాకర్, గ్రంథ పాలకులు ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రంథాలయాల ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేశారు. వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు.గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సి.ఐ. మాట్లాడుతూ, విద్యార్థులు,యువజనులు డ్రగ్స్ ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.విద్యార్థి దశ నుంచి విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ణయించుకొని ప్రణాళిక బద్ధంగా చదువుకుంటూ ఉన్నత స్థాయిలకు చేరాలని కోరారు. ప్రాథమిక ,ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరుగు పందెం,మ్యూజికల్ చైర్స్ పోటీలుతో పాటు వేరువేరుగా క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సైలు శశిధర్, రామస్వామి పాల్గొన్నారు.

## 4 వేల మందికి పైగా భక్తులు కాలినడకన పారిజాత గిరి ప్రదక్షిణ



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో భక్తులకు విశేషమైన అలంకరణలో స్వామివారు దర్శనమిచ్చారు.కార్తీక మాసం 4వ శనివారం సందర్భంగా గిరి ప్రదక్షిణ,కంకణ ధారణతో భక్తులు కాలినడకతో స్వామివారిని దర్శించుకున్నారు.వీరికి ఆలయ కార్యనిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్,ట్రస్ట్ బోర్డు చైర్మన్ అల్లూరి రామకృష్ణ ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఉచిత ప్రసాదమును అందజేశారు. ఈరోజు అన్న దాతలుగా జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు కూరాకుల ఏడుకొండలు, హను మాయమ్మ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

వీరికి ఆలయ అర్చకులు నల్లూరి రవికుమారా చార్యులు, రాఘవాచార్యులు, ఋషికేష్ చార్యులు,కుమారా చార్యులు స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేసి సన్మానించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ అల్లూరి రామకృష్ణ,అన్నప్రగడ వీర రాఘవరావు, కన్నా కృష్ణ ,కొప్పుల నాగ సురేంద్ర,ఓడిగళ్ల కుమారి శ్రీనివాస్,ముప్పిడి భాను విష్ణు, మారగాని ప్రియాంక,దండు భవాని వెంకటలక్ష్మి,ఆరేపల్లి నాని, మద్ది ప్రసాద్ పాల్గొన్నారు ఈరోజు ఆలయంకు రూ.2లక్షల 50 వేలు వచ్చాయని ఈవో కలవర శ్రీనివాస్ తెలిపారు.

## పూళ్ళ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



భీమడోలు,మేజర్న్యూస్: పూళ్ళ, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో ఆయా గ్రంథ పాలకులు అమర్నాథ్, బంగారు పాప ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం రెండో రోజుకు చేరాయి. పూళ్ళ లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తోట పెద బాబు,గుండుగొలను ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ఉపాధ్యాయులు పాశం పాండురంగారావు ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయా గ్రంథ పాలకులు తమ, తమ శాఖా గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న పుస్తకాలు, ప్రత్యేకించి పోటీ పరీక్షల పుస్తకాలు, గ్రంథాలయాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు.

## ఘనంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



కుక్కునూర్,మేజర్ న్యూస్: జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు వ్యక్తిగత పరిశుభ్రత సమాజా పరిశుభ్రత గురించి పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ సమాజం ఆరోగ్యం కోసం మంచి పారిశుద్ధ్య పద్ధతులు పాటించాలని ఈ కార్యక్రమాలు పాఠశాలలోనూ ప్రభుత్వ కార్యాలయాల్లోనూ గ్రామాల్లోనూ ప్రతి ఒక్కరూ పాటించాలని బహిరంగ మల మూత్ర విసర్జనను నిరోధించడానికి అవగాహన కార్యక్రమాలు చేయాలని పిల్లలకు వ్యక్తిగత సమాజ పరిశుభ్రత అంశాలపై పోటీలు నిర్వహించాలని ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కుకునూరు పంచాయతీ సర్పంచ్ రావు మీనా పంచాయతీ కార్యదర్శులు ధర్మ గోవిందు రమేష్ శ్రీరామచంద్రమూర్తి వరప్రసాద్ సాయిబాబు గణేష్ ఎం ఆర్ సి రమేష్ స్థానికులు రావు వినోదు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పలరాజు గూడెం శివారులో పేకాట శిబిరంపై దాడి: నలుగురి అరెస్ట్



టి.నర్సాపురం,మేజర్ న్యూస్ : టి.నర్సాపురం మండలం అప్పలరాజు గూడెం గ్రామ శివారులో పేకాట శిబిరంపై పోలీసులు శనివారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న సమాచారంతో ఎస్ఐ జయ బాబు వారి సిబ్బంది నిర్వహించిన దాడిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 9,200 రూపాయలు,52 పేక ముక్కలు,4మోటర్ సైకిళ్ల ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. టీ.నర్సాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట,కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠినంగా చర్యలు తీసుకోబడ తాయని ఎస్ఐ జయ బాబు హెచ్చరించారు.


## పాస్ పోర్ట్ పోయినది

నా పేరు సత్తిశెట్టి వివిఎన్ఆర్ చందు ప్రణీత్
తండ్రి సత్తిశెట్టి సూర్యారావు,లక్కవరం గ్రామం జంగారెడ్డిగూడెం
మండలం, ఏలూరు జిల్లా. నా ఒరిజినల్ పాస్‌పోర్టు నెల 9వ తేదీన
లక్కవరం నుండి జంగారెడ్డిగూడెం కు ప్రయాణిస్తుండగా మార్గ మధ్యలో
పోయింది.పాస్‌పోర్టు నంబర్ : డబ్ల్యూ 3828593.ఎవరికైనా దొరికినచో
నన్ను సంప్రదించవలసిందిగా మనవి.

కాంటెక్ట్ నంబర్ : 9640178487

## సంక్రాంతి నాటికి చింతలపూడి నియోజవర్గంలో రహదారుల పనులు పూర్తి

**- ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సంక్రాంతి నాటికి రహదారుల పనులన్నీ పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ ఆర్అండ్‌బి ఉన్నత అధికారులను కోరారు. శనివారం ఏలూరు ఆర్అండ్‌బి సర్కిల్ కార్యాలయంలో అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు.రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరై నప్పటికీ ,పనులలో జాప్యం చేయడం పట్ల ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. ఏలూరు - జంగారెడ్డిగూడెం రహదారి ఆరు కిలోమీటర్ల మేర 10.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు రోషన్ కుమార్ తెలిపారు. సోమవారం నుండి రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఆదివారం భూమి పూజ చేస్తామని రోషన్ కుమార్ పేర్కొన్నారు.

ఆడమిల్లి వంతెన డైవర్షన్ పనులు 20 లక్షలతో ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చింతలపూడి రావికంపాడు రోడ్డు ఆరుకోట్ల వ్యయంతో నిర్మించ నున్నారని వారం రోజులలో పనులు ప్రారంభిం చనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

చింతలపూడి-ఏలూరు, చింతలపూడి మేడిశెట్టివారిపాలెం రోడ్ల అభివృద్ధికి 4.14 కోట్లు మంజూరు చేయడం జరిగిందని టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభించ బడతాయన్నారు. చింతలపూడి కామవరపుకోట రోడ్డు 1.8 కోట్ల వ్యయంతో మరమ్మతులు చేస్తున్నట్టు ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు.రంగాపురం- తడికలపూడి, రంగాపురం బిజిలకరగూడెం రోడ్ల అభివృద్ధికి 2కోట్ల 90 లక్షలుతో ప్రతిపాదన పంపామన్నారు. చింతలపూడి పట్టణంలో ధర్మాజీగూడెంలో సీసీరోడ్లనిర్మాణానికి 4కోట్లతో ప్రతిపాదన పొందామన్నారు. నియోజ వర్గంలో అన్ని ముఖ్య రహదారులు సంక్రాంతి నాటికి పూర్తి చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# పెనుమాకలంక రహదారికి మోక్షం





**కైకలూరు,మేజర్ న్యూస్ :** ఎట్టకేలకు పెనుమకలం క రోడ్డుకి ఎమ్మెల్యే చొరవతో మోక్షం కలిగింది. శనివారం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ మండవల్లి మండలం మణుగులూరు నుంచి పెనుమాకలంక ప్రధాన రహదారిని నూతన రహదారి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు పెనుమాకలంక, నందిగామలంక, ఇంగిలిపాకలంక గ్రామాల ప్రజల ప్రధాన సమస్య రహదారి పనులు ప్రారంభించామని ఇకపై రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన రహదారిని నిర్మిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామస్థులు ఇచ్చిన మాట ప్రకారం హామీని నిలబెట్టుకున్నందుకు తమ ఇబ్బందిని గుర్తించి తమ ప్రధాన సమస్య రహదారి నూతన నిర్మాణానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంసిపిఐయు మాజీ జిల్లా కార్యదర్శి పెన్మత్స అప్పలరాజు ఇకలేరు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పెన్మత్స అప్పలరాజు మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఎంసిపిఐయు మాజీ జిల్లా కార్యదర్శి అప్పలరాజు శనివారం ఉదయం 8 గంటలకు మార్కండేయపురంలో మృతిచెందారు. ఆయన భౌతికాయాన్ని పార్టీ నాయకులు జంపన రమణరాజు ,కె.వి.రమణ,పి.సూర్య రావు,వంగా గోపి,ఎస్.కె సుభాషిణి, కె.రామలక్ష్మి సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంగారెడ్డి గూడెం ఏరియా ప్రాంతంలో వామపక్ష ఐక్య కార్యాచరణ కమిటీ ఉద్యమాలలో అప్పలరాజు చేసిన పోరాటాలను వివరించి,వారి కుటుంబానికి సంతాపం తెలిపారు.

## పొలసానిపల్లిని ఫ్రెండ్లీ ఎకో విలేజ్‌గా తీర్చిదిద్దుతున్న వారి కృషి అభినందనీయం

**- డిపిఓ కొడాలి అనురాధ ప్రశంసలు**



**భీమడోలు,మేజర్ న్యూస్:** పొలసానిపల్లి గ్రామాన్ని ఫ్రెండ్లీ ఎకో విలేజ్ గా తీర్చిదిద్దుతున్న సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన, గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వీరికి మార్గదర్శకం చేస్తున్న భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కృషి అభినందనీయమని, జిల్లా పంచాయతీ అధికారి కొడాలి అనురాధ అన్నారు. ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర -సత్యాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు నిర్వహించిన వ్యక్తిగత పరిశుభ్రత- సామాజిక పరిశుభ్రత కార్యక్రమాన్ని పరిశీలించేందుకు జిల్లా పంచాయతీ అధికారి శనివారం పొలసానిపల్లి గ్రామాన్ని సందర్శించారు. వివిధ అంశాలను తనిఖీ చేశారు. గ్రామ సందర్శనలో భాగంగా గ్రామ పరిధిలో, దాని పరిసరాల పరిధిలో చెత్త లేకుండా గ్రామపంచాయతీ తీసుకున్న చర్యలను పరిశీలించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. తడి ,పొడి చెత్త వేరువేరుగా సేకరణ ,వాటిని వేరువేరుగా విడిచేసే విధానం, వర్మీ కంపోస్ట్ తయారీ , గ్రామస్తుల భాగస్వామ్యం, అమ్మకాలు ఇతర అంశాలను పరిశీలించారు. ఇదే క్రమంలో ఏలూరు జిల్లా స్థాయిలో పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్లాస్టిక్ ను ధ్వంసం చేసేందుకు గ్రామపంచాయతీ రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ ఇన్సులేటర్ పనితీరును పరిశీలించారు.గ్రామపంచాయతీ తరపున పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేశారు.చివరిగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో మమేకమయ్యారు.పారిశుధ్య పరిరక్షణకు ,రుచిగా ,శుచిగా మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణకు పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న చర్యలు గురించి ప్రధానోపాధ్యాయురాలు తులసి తో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ. సుబ్బారావు, గ్రామ రెవెన్యూ అధికారి సాల్మన్ రాజు పాల్గొన్నారు.

## కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్టలో కాపు కార్పొరేషన్ చైర్మన్ 'కొత్తపల్లి'



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండ లంలోని యర్రం శెట్టి వారి పాలెంలో శని వారం శ్రీ కోదండ రామాలయం నిర్మాణ శిలా విగ్రహ ధ్వజస్తంభ శిఖర జయ విజయ దాసాంజనేయ ఉత్సవ విగ్రహాలు ప్రతిష్టాపన నిర్వహించారు.ఉదయం 11:30 నిమిషా లకు ప్రతిష్టాపన కార్య క్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,తెలుగుదేశం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కం శివన్నారాయణ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ముదురు ప్రసాద్ రాజు, కోటిపల్లి సురేష్, చినిమిల్లి సత్యనారాయణ, లాయర్స్ డాక్టర్లు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు పండితులు ఆశీర్వచనాలు పొందారు.ఈ కార్యక్రమాన్ని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వైయస్ బాబులు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్యక్ర మానికి హాజరైన అతిథులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## ఎంఆర్‌పి పై రూ.6 తగ్గించినా ఆక్వా రైతుకు చేరడం లేదు

**- సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ఇటీవల తమ సంఘం పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతుల మేత ధర తగ్గిస్తామన్న హామీ మేం కు కంపెనీలు రూ.6 తగ్గించాయని, దీనివలన రైతుకు లాభం లేదని క్షీరారామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చెప్పారు. పాలకొల్లు కాస్మో కాంప్లెక్స్‌లో శనివారం రైతులతో సమావేశం అయి తదుపరి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు ఇటీవల ఫ్యాక్టరీలు మేత ధర కిలోకు 6 తగ్గించారని అయితే ఫ్యాక్టరీలు కేవలం ఎంఆర్పి ధరను తగ్గించాయని, ఇన్ వాయిస్ పై కాదని దీని వలన రైతుకు ధర తగ్గలేదని చెప్పారు. కనీసం డీలర్‌కు తగ్గించిన రైతుకు ఉపయోగం ఉండేదని ఈ అంకెల గారడీ వలన రైతుకు ఉపయోగం లేదని చెప్పారు. అసలు ఈ 6 తగ్గింపు వలన ఎవరికి లాభం ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుకు జరిగిన అన్యాయం గురించి చర్చించేందుకు డిసెంబర్ 1న పాలకొల్లులో రైతులు సమావేశం అయి తదుపరి కార్యాచరణ రూపొందిస్తారని ఆయన చెప్పారు.ఈలోపు రైతులకు జరుగుతున్న అన్యాయం గురించి రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయు డు దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు.ఆక్వా రైతు సంఘం నేతలు బోనం చినబాబు, మేడిది జాన్ రాజు, భూపతిరాజు శ్రీనివాస్, డేవిడ్, పెన్మెత్స రామ భద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వం విజ్ఞానానికి గణిత శాస్త్రం ఆధారం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గణిత శాస్త్రం ఒక వ్యక్తి తెలివితేటలు, శ్రద్ధను అబి వృద్ధి చేయడంలో ఉద్దేశించిన లక్ష్యాన్ని లేదా సంకల్పాన్ని సాధించడంలో ప్రాథ మిక పాత్రను పోషిస్తుంది. గణితశాస్త్రం విశ్వం విజ్ఞానానికి ఆధారం. ఇది ఉత్పత్తి శాస్త్రం.సాంకేతికత అభివృద్ధిలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది అన్నారు సెయింట్ థెరిసా మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ మెర్సి. అంతటి ప్రాధాన్యత ఉన్న గణిత శాస్త్రాన్ని విద్యార్థులు, పరిశోధకులకు మరింత చేరువ చేయడానికి తమ కళాశాలలో ఒక కార్యాశాల నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల19, 20వ తేదీలలో కళాశాల లోని గణిత శాస్త్ర విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల కార్య శాల పత్రికను ఆవిష్కరించి వివరాలను వెల్లడించారు.గణిత శాస్త్ర విభాగాధిపతి గోపీనాథ్ మాట్లాడుతూ సమకాలీన విషయాలలో ఇటీవల ధోరణి గురించి తెలుసుకోవడానికి, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం, సృజనాత్మకత, మరియు జట్టు కృషి వంటి ముఖ్యమైన నైపుణ్యాలను విద్యార్థులలో అభివృద్ధి చేయ డానికి, విద్యార్థులకు పరిశోధకులకు విద్యావేత్తలతో సంభాషిం చడానికి ఒక సాధారణ వేదికను అందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.కార్యక్రమంలో ఉప ప్రధానాచార్యులు సిస్టర్ సునీల రాణి,వివిధ విభాగా ధిపతులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యకర వాతావరణానికి కీలకం





– ఎమ్మెల్యే బడేటి చంటి,మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యకర వాతావరణానికి అత్యంత కీలకమని ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. లక్ష్యసాధన దిశగా నిరంతరం పాటుపడడం ద్వారానే స్వచ్ఛతా అనే వృక్షాన్ని సజీవంగా ఉంచగలమనే విషయాన్ని ప్రతిఒక్కరూ గ్రహించి, ఆచరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక 23వ డివిజన్ ఫిరంగుల దిబ్బ ప్రాంతంలో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అలాగే అక్కడవున్న భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఉత్తమ సేవలు అందించిన ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు ఒక్కొక్కరికి 5వేల రూపాయలు నగదు, మోమెంటో అందించి సత్కరించారు. స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ముందుచూపుతో అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారని అన్నారు. అందులో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అగ్రభాగంలో నిలుస్తుందని పేర్కొన్నారు.

నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో నగరంలో స్వచ్ఛతకు అగ్రతాంబూలం ఇస్తున్నామని చెప్పారు. ప్రజలు కూడా దీనికి సహకారం అందించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు,ఇన్‌ఛార్జ్ కమిషనర్ శ్రీనివాస్,కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గూడవల్లి శ్రీనివాస్, డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రెడ్డి రామకృష్ణ,ఏఎంసీ వైస్ చైర్మన్ నడపన భాస్కరరావు,వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని 2వ వార్డులో శ్రీ అమరేశ్వర స్వామి నూతన కమిటి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,రాష్ట్ర కార్యనిర్వాహక కారదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు,రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు,ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, తిరుమాని శశిదేవి, బస్వాని నాగమణి, గుడాల సునీత,పెమ్మడి శశిదేవి, కాగిత వెంకటేశ్వరరావు, బర్రె మురళి, గుడాల రామకృష్ణ, నాట్ర నరేష్, నాగిడి రాంబాబు, శృంగారకవి శ్రీనివాస్, నూతన కమిటిల కుటుంబ సభ్యులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గముచే ప్రమాణ స్వీకారం చేయించారు.

# సామాజిక బాధ్యతగా వ్యక్తిగత,సమాజ పరిశుభ్రత





– 'స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర'ను మనస్సు పెట్టి పనిచేయాలి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత ,సమాజ పరిశుభ్రత" అనే థీమ్ తో జిల్లా కలెక్టరేటు ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, గోదావరి వనంలో పూల మొక్కను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, దీనివల్ల వ్యాధులకు దూరం కావచ్చన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని, పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి రోజులలో మొక్కలను నాటి వాటిని పరిరక్షించడం ఒక అభిరుచిగా చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతి నెల మూడవ శనివారం పట్టణ, గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ, ప్రభుత్వ యేతర సంస్థలలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంగా పాటించడం జరుగుచున్నదని అన్నారు. దీనిలో భాగంగా ఈ రోజు వ్యక్తిగత – సమాజ పరిశుభ్రత థీమ్ తో జిల్లా అంతటా విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పబ్లిక్ టాయిలెట్లు,బస్టాండ్లలో,సామూహిక టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన ఆవశ్యకతను వివరించడంతో పాటు, పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, పరిపాలన అధికారి నాంచారయ్య,సెట్ వేల్ సిఇవో కె.యస్.ప్రభాకర రావు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, ఉద్యోగులు, జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ, సభ్యులు యం.చంద్రశేఖర రావు, ఏ.నాగేశ్వర రావు, మానవత యూనిట్ ప్రెసిడెంటు వై.నిర్మల, రెడ్ క్రాస్ వాలంటీర్లు, మానవత సభ్యులు, ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే రైతు బజార్ ఏర్పాటు : ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :**ప్రజలు రైతులకు ఉపయోగపడే రైతు బజార్ను మార్కెట్ కమిటీ నిధులతో త్వరలోనే నిర్మిస్తామని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే రోషన్ కుమార్ చింతలపూడి ఏఎంసి చైర్ పర్సన్ చీదరాల దుర్గా పార్వతి మధుబాబు,మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎస్కె ఎం భాషాతో కలిసి జంగారెడ్డిగూడెం లోని రైతు బజార్ స్థలాన్ని పరిశీలించారు. రైతు బజారుకు దాఖలు పరిచిన 50 సెంట్లు స్థలాన్ని కొలిచి మార్కెట్ కమిటీకి అప్పగించాలని, అక్రమణలు తొలగించాలని డిప్యూటీ తహసిల్దార్ రమేష్‌కు ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మేకా ఈశ్వరయ్య జనసేన నాయకులు చీదరాల మధు బాబు, పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ తదితరులు ఉన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛతతోనే సాధ్యం : సర్పంచ్ శ్యామల సోనీ



**పెనుగొండ, మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛతతోనే సాధ్యమని పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామల సోనీ అన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల సోనీ మాట్లాడుతూ రాష్ట్రాన్ని శుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛఆంధ్రా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పట్టణాన్ని స్వచ్ఛత పట్టణంగా రూపొందించేందుకు ప్రజలు తోడ్పాటు అందించాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమాజ పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక రకాల వ్యాధులను ముందుగానే నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు
## : సొసైటీ చైర్ పర్సన్ దుగ్గిన శ్రీను



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** దళారుల చేతిలో రైతులు మోసపోకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరింపూడి వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్పర్సన్ దుగ్గిన శ్రీను అన్నారు. మండల తాసిల్దార్ ఎన్. నాగరాజు,గ్రామ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి, ఎడ్యుకేషనల్ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి పలువురు ప్రముఖులు పాల్గొని ఖరీఫ్ సీజన్ 2025– 2026 కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షులు దుగ్గన శ్రీను మాట్లాడుతూ ఆరుకాలం పంటను పండించిన రైతులు నా దళారులు,మిల్లర్లు చేతుల్లో నష్టపోకుండా కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు చేయడం ఎంతో సంతోషకరమని కొనుగోలు చేసిన రోజుల వ్యవధిలో వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ వ్యవసాయ అధికారి పోసా రావు,మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర చిన్నరాజు, జనసేన మండలం పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీను,గంగిరెడ్ల మేకల దేవి, సొసైటీ సిబ్బంది కూటమి నాయకులు పలువురు పాల్గొన్నారు.

# జర్నలిస్టు యద్దనపూడి సూర్యనారాయణమూర్తి సేవలు చిరస్మరణీయం



**తాడేపల్లిగూడెంమేజర్ న్యూస్ :** సమాజ సేవకునిగా ,జర్నలిస్టుగా ప్రజల అభిమానాన్ని పొందిన స్వర్గీయ యద్దనపూడి సూర్యనారాయణమూర్తి చిరస్మరణీయుడని ప్రధమ శ్రేణి గ్రంథాలయ అధికారి వి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక శాఖా గ్రంధాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ యద్దనపూడి సూర్యనారాయణమూర్తి 97వ జయంతి సందర్భంగా సిటీ కేబుల్ సీనియర్ వీడియో గ్రాఫర్ సీలే రాజు,సీనియర్ జర్నలిస్ట్ కే.శ్రీనివాసులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన గ్రంథాలయ శాఖ అధికారి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్గీయ సూర్యనారాయణమూర్తి సమాజానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన స్ఫూర్తిగా మనందరం క్రమశిక్షణతో సమాజ సేవకు పున రంకితం కావాలని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ గంగాధర్ రావు మాట్లాడుతూ సంఘ సేవకులు సంఘానికి రెండు కళ్ళు అయినా స్వర్గీయ సూర్యనారాయణ మూర్తి ప్రశంసానీయుడని అన్నారు. ఏపీ యు డబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి,సీనియర్ జర్నలిస్ట్ చెట్లపల్లి రామకృష్ణ,ఏపీయూడబ్ల్యూజే కార్యదర్శి గజపతి ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరి యద్దనపూడి సుబ్బారావు, గ్రంధాలయ సంస్థ ఉద్యోగులు పాఠకులు సీనియర్ విలేకరి రామరాజు కే మహేష్ బాబు జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ వనసమారాదానకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి ఆహ్వానం



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల కార్తీక వనసమరాధాన మహొత్స వానికి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని జిల్లా కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈనెల 23 తేదీ ఆదివారం ఏలూరు సమీపంలో చోది మెళ్ళ గ్రామంలో వన సమారాధన నిర్వహించ ూనున్నట్లు జిల్లా అధ్యక్షులు జబీర్ తెలిపారు.శనివారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బాలరాజు కలిసి ఆహ్వాన పత్రికలు అందించి వన సమారాధనకు రావాలని ఆహ్వానించారు.జర్నలిస్టుల సమిష్టి కార్యక్రమాలకు హాజరు కావడం గౌరవంగా భావిస్తున్నానని తప్పక హాజర వుతానని బాలరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు జబీర్ ,కార్యదర్శి హరీష్, ఉపాధ్యక్షులు శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, ప్రదీప్, మండల ఉపాధ్యక్షులు కొప్పుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణేశ్వరంలో లక్ష రుద్రాక్ష పూజలు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలం లోని లక్ష్మణేశ్వరంలో గల శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి వారి ఆలయంలో లక్ష రుద్రాక్షలు పూజలు శనివారం సామూహికంగా నిర్వహించారు.

పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈవో ఆర్ వి వి ఎస్ కుమార్, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు మనోహర్‌కి సత్కారం

**– నాట్య కళా విశారద కె వి సత్యనారాయణ అభినందనలు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** యువకులు,శ్రీ గౌరీ దేవి ఆలయ సంక్షేమ కమిటీ కార్యదర్శి తంగేటి మనోహర్ ని ఏలూరు టౌన్ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా ప్రముఖ నృత్య కళాకారులు,నాట్య కళా విశారదా,శ్రీ గౌరీదేవి ఆలయ సంక్షేమ కమిటీ, గానుగులపేట, గౌరవ అధ్యక్షులు కె వి సత్యనారాయణ అభినందించారు.

శనివారం గౌరీ మందిరంలో సత్కరించారు. ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు చేరుకొని సాంఘిక సేవ దైవ సేవ చేసే శక్తిని మనోహర్‌కి ప్రసాదించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు డా అల్తీ సాయి ప్రసాద్, కోశాధికారులు గెద్దాడ ఏడుకొండలు, కొత్తల రాజు,కమిటీ సభ్యులు సాలిపల్లి మురళి,కాగాని సురేష్, బొడ్డు సురేష్ జల్లా శ్రీనివాస్,కర్పూరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడపాలి : డాక్టర్ గురజాడ



**పెనుగొండ, మేజర్ న్యూస్:** పిల్లల ఇష్టాయిష్టాలతో పనిలేకుండా తల్లిదండ్రులు లేనిపోని ఆర్భాటాలకు పోయి, విద్యార్థులకు ఆసక్తిలేని విద్యను నేర్పిస్తున్నారని దీనికారణంగా నేటి తరం విద్యార్థులలో నైతికత లోపిస్తోందని అదేవిధంగా వారి జీవన శైలిలో కూడా విపరీత పోకడలు కనిపిస్తున్నాయని ప్రముఖవక్త డాక్టర్ గరికిపాటి గురజాడ అన్నారు. స్థానిక శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరి, పితాని వెంకన్న జూనియర్ కళాశాల (ఎయిడెడ్) నందు శనివారం ఏర్పాటు చేసిన నేటి విద్యార్థులకు నైతికవిలువల అవసరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో సమయం గడపాలని అన్నారు.తొలుత కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వెంకట రామ సూర్య నారాయణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కలిసి డాక్టర్ గురజాడ దంపతులకు స్వాగతం పలికారు.

కార్యక్రమ అనంతరం డాక్టర్ గురజాడకు వారి చిత్రపటాన్ని బహూకరించి దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, చింతాకుల గోపాలకృష్ణ తదితరులు,800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలరత్న అవార్డుకు చింతలగరువు పాఠశాల విద్యార్థిని ఎంపిక



**పోడూరు, మేజర్ న్యూస్:** కమలాకర మెమోరియల్ ఛారిటబుల్) ట్రస్టు, కమలాకర లలిత కళాభారతి వారు తొలి భారత ప్రధాని పండిట్ జవహార్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన చిన్నారులకు ఇచ్చే 'బాలరత్న' అవార్డుకి పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న వనం హర్షిత ఎంపిక చేయబడినట్లు ట్రస్ట్ నిర్వాహకుల నుండి శనివారం సమాచారం వచ్చింది.ఈ అవార్డును ఈ నెల 18వ తేదీన హైదరాబాద్ లో ట్రస్ట్ నిర్వాహకుల నుండి హర్షిత అందుకోబోతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు జి.విజయ కుమార్,జి.వి.సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్,యం.పి.టి.సి విప్పర్తి శారద, ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు,యస్ యం.సి చైర్మన్ బొంతు వీరాంజనేయులు,స్థానిక నాయకులు శీలం వాసు,వడ్లపాటి మోహన రంగా తదితరులు హర్షితను అభినందించారు.

## సెంట్రల్ బ్యాంకులో ఆర్థిక అక్షరాస్యత సదస్సు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ ) బ్రాంచ్ పరిధిలో గల సహకార సంఘం నందు నాబార్డ్ వారి సౌజన్యంతో ఖాతాదారుల ఆర్థిక అక్షరాస్యత అవగాహనా సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్సీ కౌన్సిలర్ ఎం.బాలకృష్ణ మాట్లాడుతూ బ్యాంకు అందిస్తున్న రూపే డెబిట్ కార్డు,మొబైల్ బ్యాంకింగ్,పీఎంజేజేబీవై, పీఎంఎస్బీవై ఇన్సూరెన్సు పథకాల ప్రయోజనాలు వివరించారు. ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్స్ బాగా పెరిగిపోయాయని ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో సైబర్ క్రైమ్స్‌కి పాల్పడుతున్నారని వాటి పట్ల అప్రమత్తత ,అవగాహన కల్పిస్తూ ఇంకా బ్యాంక్ అందిస్తున్న అనేక సేవలను ఖాతాదారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఖాతాదారులు బ్రాంచ్ మేనేజర్ పిబి శ్రావణి,సూపర్ వైజర్ ఎం.రామచంద్రరావు,నరసాపురం పీఏసీసీ ప్రెసిడెంట్ అధికారి అనంత రామారావు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాజరు అయిన కొంత మంది రైతులను సత్కరించారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహా ప్రతిష్ట



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండ లంలోని రాచన్న గూడెంలో శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట మహొత్సవం శనివారం ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.అర్చకులు బ్రహ్మశ్రీ చేబ్రోలు సుబ్రహ్మణ్య శర్మ వేదమంత్ర మంత్రాల నడుమ మండప పూజ, పూర్ణాహుతి, పండిత ఆశీర్వచనం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అన్న సమారాధన చేశారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి విగ్రహాలను కామయ్యపాలెంకు చెందిన చలగంటి చిన్న దంపతులు అందించారు. జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము సర్పంచ్ సున్నం వరలక్ష్మి వైఎస్ఆర్సిపి నాయకులు వనమా రామకృష్ణ గ్రామ పెద్దలు అల్లి రాంబాబు ఆలయాన్ని సందర్శించి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ ప్రతిష్టా కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు.

# నూజివీడులో దళిత రైతు భూమిలో ఫెన్సింగ్ ధ్వంసం,అక్రమ ప్రవేశం



- ఎస్పి కార్యాలయంలో ఫిర్యాదు
- నిందితులపై చర్యలు తీసుకోవాలి : పూలే

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా నూజివీడు మండలం జంగంగూడెం గ్రామంలో దళిత రైతు బి.ఆర్.టి.ఎస్.పూలే అనే వ్యక్తికి చెందిన వ్యవసాయ భూమి (ఆర్ స్.నంబర్.106/1&106/2 -మొత్తం3 ఎకరాలు 84 సెంట్లు) పై ఆధిపత్య కులాల వారు ఈనెల 11వ తేదిన మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.సుమారు 12 మందికి పైగా వ్యక్తులు అనుమతి లేకుండా పూలే పొలంలోకి అక్రమంగా చొరబడి,వారు వేసుకున్న ఫెన్సింగ్‌ను ధ్వంసం చేసి,గేటు ధ్వంసం చేసికుల ద్వేషంతో దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఘటనను పొలం కౌలుదారుడు హనుమంతరావు అనే వ్యక్తి ప్రత్యక్షంగా చూసి ఫోటోలు తీసియజమానికి పంపించారన్నారు .పొట్నూరి అశోక్ సర్పంచి భర్త,వల్లభనేని భాస్కరరావు పొట్నూరి రాంబాబు, నక్క శ్రీను,గుడివాక వెంకటేశ్వరరావు,ముళ్లపూడి శ్రీను,తలపాల సంగీతరావు తలపాల మేషక్ పొన్నం రంగారావు,కొలికి పాములవెంకటేశ్వరరావు, తమ్ముంద్రు కుమార్, తొమ్మంద్రు కిషోర్‌మొదలైన వారు ఉన్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ దాడి కుల ఆధిపత్యం,దళిత రైతు భూస్వామ్యాన్ని అణగదొక్కడానికి చేసిన నేర చర్య,షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తిపై ప్రణాళికాబద్ధంగా చేసిన కుల దౌర్జన్యం అని పూలే పేర్కొన్నారు.పూలే జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో మూడు సార్లు ఫిర్యాదు చేసినా స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులకు ఇప్పటికే ఫిర్యాదు సమర్పించిన దళిత రైతు పూలే ఈనెల 13నఏలూరు జిల్లా ఎస్ పి కార్యాలయానికి, నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్‌కు, ఫిర్యాదు కాపీలు సమర్పించారు.అయితే ఇప్పటి వరకు కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదని పేర్కొన్నారు.

## మాస్ స్పెక్ట్రోమెట్రీపై పి.జి. కెమిస్ట్రీ విద్యార్థులకు అతిథి ఉపన్యాసం



**ఏలూరు, మేజర్ న్యూస్:** స్థానిక సర్‌సి.ఆర్.రెడ్డి పి.జి. కళాశాలలో పిజి కెమిస్ట్రీ విభాగం,ఐ.క్యు.ఏ.సి. సంయుక్తంగా అతిథి ఉపన్యాసం కెమిస్ట్రీ విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించారు. డా. యు.వి.ఆర్. విజయ సారధి,సీనియర్ సైంటిస్ట్, సి.ఎస్.ఐ.ఆర్.-ఐ.ఐ.సి.టి. హైదరాబాద్ వారు "మెటీరియల్స్ (పదార్థాల) విశ్లేషణ కోసం ఉపయోగించే కొన్ని ముఖ్యమైన మాస్ స్పెక్ట్రోమెట్రిక్ సాంకేతికతలు" అనే అంశం పై ప్రసంగించారు. మాస్ స్పెక్ట్రోమెట్రీ అనేది ఒక విశ్లేషణాత్మక సాంకేతికత, ఇది నమూనాలోని రసాయన సమ్మేళనాలను వాటి ద్రవ్యరాశి-నుండి-ఆవేశం నిష్పత్తి ఆధారంగా గుర్తిస్తుందని, ఈ ప్రక్రియలో సాధారణంగా ఐదు ప్రధాన దశలు ఉంటాయని తెలిపారు

.ఇది రక్త నమూనాలు, మూత్రం, కేశాలు లేదా కణజాలాలలో ఉన్న మందులు, (డ్రగ్స్), విష పదార్థాలు లేదా ఆల్కహాల్ ఉనికిని సాంద్రతను ఖచ్చితంగా గుర్తిస్తుందని, బాంబు దాడులు జరిగిన ప్రదేశాలలో సేకరించిన నమూనాలలో పేలుడుపదార్థాల అవశేషాలను గుర్తించడానికి ఈటెక్నాలజీ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిజి కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు, డైరెక్టర్ డా. వి.ఆర్.ఎస్.బాబు యలమర్తి, ఇంచార్జి ప్రిన్సిపాల్ కె.విశ్వేశ్వరరావు, కెమిస్ట్రీ విభాగాధిపతి డా.జి.రాము, వి.ఏ.ఎన్. సతీష్, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శిరగాలపల్లిలో శాస్త్రోక్తంగా లక్ష బిల్వార్చన



**యలమంచిలి,మేజర్ న్యూస్:** శిరగాలపల్లి గ్రామంలోని శ్రీ ఉమా మల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం లక్ష బిల్వార్చన పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శంకరమంచి చటర్జీ, ఆచంట శివాలయం అర్చకులు శంకరమంచి ఉమామహేశ్వరరావు, కొడమంచిలి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అర్చకులు శంకరమంచి రాము ఆధ్వర్యంలో బిల్వార్చన పూజలు జరిగాయి. పూజలో భాగంగా ఉదయం గ్రామ ప్రదక్షిణ, గోపూజ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు సూర్య నమస్కారాలు, సహస్ర లింగార్చన, జ్యోతిర్లింగార్చన మధ్యాహ్నం లక్ష బిల్వపత్రి పూజరుద్రహెూమం,సుమంగళిలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ గొడవర్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తులు సహకారంతో ఈ పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యి పూజలో పాల్గొన్నారు.

# మేడపాడు గ్రామ దేవతల విగ్రహాల పునః ప్రతిష్ట



శ్రీశ్రీశ్రీ కొర్లపాటి వెంకమ్మ తల్లి



శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారు



శ్రీశ్రీశ్రీ జువ్వాలమ్మ అమ్మవారు

**యలమంచిలి,మేజర్ న్యూస్:** యలమంచిలి మండలం మేడపాడు గ్రామదేవత జువ్వాలమ్మ అమ్మవారు.మేడపాడు గ్రామ ఇలవేల్పులు కొర్లపాటి వెంకమ్మ, కనకదుర్గమ్మ, జువ్వాలమ్మ అమ్మవార్ల విగ్రహ పునః ప్రతిష్ట ఉత్సవం శనివారం అంగరంగవైభవంగా జరిగింది. శైవాగమ పండితుడు బాదంపూడి చిరంజీవి శర్మ బ్రహ్మత్వంలో మాజీ సర్పంచ్ అడ్డాల వాసుదేవరావు, ఊర్మిళ ధనలక్ష్మీ దంపతులు పీటలపై కూర్చుని హెూమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి నూతన విగ్రహాల తెరలను శాస్త్రోక్తంగా తొలగించారు. గోదర్శనం అనంతరం భక్తులకు అమ్మవార్ల దర్శనం కల్పించారు. ఈసందర్భంగా భక్తులకు అఖండ అన్నసమారాధన ఏర్పాటుచేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు, వైఎస్సార్‌సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), ఎంపీపీ వినుకొండ ధనలక్ష్మీ రవికుమార్, గుణ్ణం నాగబాబు,చెల్లెంఆనందప్రకాష్, యడ్ల తాతాజీ, నడపన గోవిందరాజులు, ఉచ్చుల స్టాలిన్ తదితరులు అమ్మవార్లను దర్శించుకున్నారు.

## 17న కొప్పర్రు సొసైటీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం : చైర్మన్ అందే నరేన్



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని కొప్పర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 సోమవారం ఉచిత మేఘ కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సహకార సంఘం చైర్మన్ అందే నరేన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పుట్టిన రోజు సందర్భంగా ఈకార్యక్రమం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. కొప్పర్రు,లిఖితపూడి,కే బేతపూడి తదితర గ్రామ ప్రజల సౌకర్యార్థం ఏలూరు ఆశ్రం ప్రభుత్వ వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారన్నారు.ప్రజలు, వృద్ధులు ,మహిళలు ఈ ఉచిత కంటి శిబిరముకు హాజరు అయ్యి కంటి పరీక్షలు,కళ్ళ అద్దాలు,కంటి ఆపరేషన్లు కు కావలసిన పత్రాలను తీసుకుని వచ్చి ఉచిత వైద్య సదుపాయమును సద్వినియోగం చేసుకొనవలసిందిగా నరేన్ కోరారు.

## కామవరపుకోట గ్రంథాలయంలో పుస్తకప్రదర్శన



**కామవరపుకోట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం రెండో రోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పలు జాతీయ, అంతర్జాతీయ అంశాల పుస్తకాలతో పాటు దేశ స్వాతంత్ర్య చరిత్ర పుస్తకాలు, చిన్న పిల్లల పుస్తకాలు ప్రదర్శనలో ఉంచారు. ఈపుస్తక ప్రదర్శనను ముఖ్య అతిథి సీపీఐ నాయకులు టీవీఎస్. రాజు ప్రారంభించారు. విశ్రాంత విద్యుత్ శాఖ ఉద్యోగి ప్రసాద్, టీవీ. రామారావు, గ్రంథ పాలకులు తోట అరుణ్‌కుమార్, స్కూల్ విద్యార్థులు, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉచిత బోధన సామాగ్రి కిట్స్ పంపిణీ



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** భవిత కేంద్రంలో శనివారం నియోజకవర్గ స్థాయిలో ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగుల పిల్లలకు మేధో వైకల్యం జాతీయ మానసిక ప్రభుత్వ సంస్థ వారు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్స్ అందజేశారు.ఈ సందర్భంగా విద్యా సమన్వయకర్త టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వైకల్యం సమస్యను అధికమించి పాఠశాలకు వెళ్లి నార్మల్ పిల్లతో సమానంగా చదువుకోవడానికి సమగ్ర శిక్ష వారు ఉపకరణాల నిర్ధారణ శిబిరములు నియోజకవర్గం సాయిలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వం దివ్యాంగుల పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలలో భాగంగా ఈ విద్యా సంవత్సరం మొదటి విడతగా ఈ వివిధ రకాల అలవెన్సు పిల్లల తల్లిదండ్రుల ఖాతాలో జామ చేశామన్నారు. భవితా కేంద్రంలో సమగ్రశిక్ష ద్వారా దివ్యాంగుల పిల్లలకు కల్పిస్తున్న కార్యక్రమాల గురించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవోలు పుష్పరాజ్యం, శామ్యూల్,న్యాయవాది సుప్రజ, ఉపాధ్యాయులు శారద తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ పున: ప్రతిష్ట, ధ్వజస్తంభ అవరోహణ





**– హాజరైన ఎమ్మెల్యే ధర్మరాజు,టిడిపి నేత బాబ్జి,
వైసీపీ నేతలు జనార్దన్‌రావు,గొర్రెల శ్రీనివాస్**

**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం బాదంపూడి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం జరిగింది. ఈ ఆలయం ఎంతో పురాతన మైనది. దీనిని పునర్ నిర్మించాలని గుడి కమిటీ పెద్దలు గులిపల్లి వెంకట నాగేశ్వరరావు,వొంకిన వెంకటేశ్వరరావు, వేమల ప్రవీణ్,ముళ్ళపూడి మాధవ్, మిరపల శ్రీహరి ఆధ్వర్యంలో ఈ ఏడాది ఏప్రిల్ 12 వ తేదీన శంకుస్థాపన చేశారు.అతి త్వరగా ఈ నిర్మాణాన్నిఈ నెల 13న నూతన విగ్రహానికి విఘ్నేశ్వర పూజ, హోమాలు, 14న అభిషేకం,15వ తేదీ విగ్రహ పునప్రతిష్ట, ధ్వజస్తంభ అవరోహణ వైభవంగా నిర్వహించారు. 15వ తేదీ శనివారం సుమారు ద15 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్న సమారాధనలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.కుల,మతాలకు అతీతంగా గ్రామ పెద్దలు, భక్తులు,ప్రజలు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, తాడేపల్లిగూడెం తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి వలవల బాబ్జి, వైఎస్ఆర్సిపి నాయకులు చెన్న జనార్ధన్‌రావు,గొర్రెల శ్రీనివాస్,డిసిసిబి డైరెక్టర్ మైలవరపు కృష్ణ, హేమల సాయిబాబా, పెంటపాడు మండల టిడిపి అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు,ఎపి టైలర్స్ కార్పోరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, తదితర పెద్దలు పాల్గొన్నారు.గుడి నిర్మాణానికి సుమారు 75 నుంచి 80 లక్షల రూపాయల వరకు ఖర్చు అయిందని కమిటీ వారు తెలియజేసి దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** బాలల దినోత్సవం పురస్కరించుకుని హెచ్ డి ఎఫ్ సి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ తణుకు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదిత్య స్కూల్ నందు డ్రాయింగ్ పోటీలలో నిర్వహించినట్లు బ్రాంచ్ మేనేజర్ మాగి నాగ చింతారావు చెప్పారు.ఈ పోటీలు ఒకటినుండి ఐదోవ తరగతి విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు.ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్.డి.ఎఫ్.సి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జీవిత భీమా సంస్థలో అగ్రగామి అయిన హెచ్ డిఎఫ్‌సి అత్యంత నమ్మకమైన సంస్థ అని చింతారావు చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ రవికుమార్,అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నారాయణ మూర్తి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అలరించిన కవి సమ్మేళనం




**ఏలూరు, మేజర్ న్యూస్:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల సందర్భంగా స్థానిక ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ గరికపాటి ఆర్ట్స్ థియేటర్ వారి ఆధ్వర్యంలో శనివారం కవి సమ్మేళనం నిర్వహించారు. సభకు సంస్థ అధ్యక్షులు గరికపాటి కాళిదాసు అధ్యక్షత వహించి కవులు,కవిత్వం గొప్పతనం గురించి వివరించారు. కార్యక్రమంలో సాహిత్య కళారత్న మైలవరపు గురుశర్మ, ఆర్ష సేవారత్న జంధ్యాల కళ్యాణశ్రీ, కవి శేఖరీ ఈమని జగత్ త్రిపుర సుందరి ,ఫణిదర్ పోణంగి తదితరులు డాక్టర్‌గారికి పాల్గొని వారి కవితలతో సభికులను అలరింప చేశారు.ఎమ్.శేఖర బాబు కార్యదర్శి జిల్లా గ్రంథాలయ సంస్థ కవులను దుశ్శాలువాలతో సత్కరించారు.

# శాఖా గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** స్థానిక శాఖా గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా 2వ రోజు శనివారం ఉదయం 10గంటలకు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల 2వ విద్యాధికారి పరసా వెంకటరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కాళీ సమయంలో గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి అని తెలిపారు.

అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు క్యారమ్స్ పోటీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.దేవస్థనం సంస్కృత ఉన్నత పాఠశాలకు చెందిన జి.నీలవేణి,సి హెచ్.ప్రసాద్, కె.సుధాకర్ మాస్టార్,సెయింట్ జేవియర్ స్కూల్ మాస్టర్ అయిన బి.ఏసురత్నం,గురుకుల పాఠశాల టీచర్ బి.ప్రసన్నలత, గ్రంథాలయ అధికారి యన్.సి.హెచ్.రామకృష్ణ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోషన్ చొరవతో అమెరికా పెట్టుబడిదారులు ఒప్పందం




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కృషి ,చొరవతో విశాఖపట్నంలో జరుగుతున్న సిఐఐ సదస్సులో అమెరికాకు చెందిన పెట్టుబడిదారులు సుమారు 300 నుండి 500 కోట్ల రూపాయిల వరకు పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. శనివారం ఈ బృందం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో చర్చించి ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ పెట్టుబడులు ఐటి,బయో సస్టయిన్ రంగాల్లో పెట్టనున్నట్లు ఈ బృందం ప్రతినిధి అశోక్ పేర్కొన్నారు.బృందంతో సభ్యులతో రోషన్ కుమార్ తరచూ బృంద సమావేశాలు జరిపి, వారిని ఐటిలో పెట్టుబడులు పెట్టాలని ప్రోత్సహించి ఈ సదస్సులో భాగస్వామ్యం కల్పించడంతో శనివారం ఒప్పందంపై వారు సంతకాలు చేశారు. ఒప్పంద సమయంలో యూఎస్ఏ ప్రతినిధులు ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రోత్సాహంతోనే తమ ఈ సదస్సులో పాల్గొన్నామని వివరించారు.

## సబ్ జైలును తనఖీ చేసిన న్యాయమూర్తి రాజ్యలక్ష్మి



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** అదనపు జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎస్.రాజ్య లక్ష్మి శనివారం పట్టణంలోని ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు.జైలు ముద్దాయిలను కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షణికావేశంలో చేసే తప్పులకు సమాజం లోను, బంధువుల మధ్యలోను దోషులవుతారని, గొడవలకు వెళ్ళే ముందు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాల న్నారు.ఏదైనా కేసులో ఒకసారి అరెస్ట్అయితే ఆనీడ జీవితాంతం వెంటాడుతుందన్నారు. సమయస్ఫూర్తితో సమస్యను కృరిష్కరించు కోవాలి గాని గొడవ పడి జైలుకు రావడం మంచిదికాదన్నారు. జైలు ముద్దాయి పరివర్తనతో బయటికి వెళ్లాలన్నారు.ఆర్థిక స్తోమత లేనివారు అప్పీల్ చేసుకొనుటకు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఉప కారాగారం పర్యవేక్షణాధికారి టి.అప్పారావు,జైల్ సిబ్బంది, ప్యానల్ న్యాయవాది, శిరీష, పి.ఎల్.వి బి.శ్యామ్ కుమార్ రాజీ పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో పుస్తక పఠనం అలవాటుగా చేసుకోవాలి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** బాల బాలికలు విద్యార్థి దశలో బుక్ రీడింగ్ అలవాటుగా చేనుకోవాలని స్థానిక మండల తహసిల్దార్ వై. రవికుమార్ అన్నారు.శనివారం మండల కేంద్రం పెనుమంట్ర లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు అయన హితావు పలికారు. అనంతరం వకృత్వ పోటీలను నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానో పాధ్యాయు రాలు లింగం శారద,ఎంపీటీసీ సభ్యురాలు సిహెచ్. మంగాదేవి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్.దాన కృష్ణ, ఎస్. రవి,అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రంథ పాల కుడు డి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. మార్టేరులోని లైబ్ర రీలో రెండవ రోజు కార్యక్రమాలు మానవతా సంస్థ సహకారంతో నిర్వహించినట్టు లైబ్రరీ అధికారి పి.టి.శివకుమార్ తెలిపారు.

## నేటి యువత భగవాన్ బిర్సా ముండా దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** స్వాతంత్రోద్యమ చరిత్రలో బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించి గిరిజనులలో విప్లవాగ్నిని రగిలించిన 'భగవాన్' బిర్సా ముండా దేశభక్తి, స్వాభిమానం, పోరాటం యువత, విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్ధనరావు పిలుపునిచ్చారు. శనివారం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన, గిరిజనోద్యమ నాయకుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జరిగిన సమావేశంలో, ఉపాధ్యాయుని కొవ్వాసి బాలాంజలి బిర్సా ముండా చి త్రపటానికి వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిర్సా ముండా దేశభక్తి గిరిజన ఉద్యమంలో ఆయన పాత్ర వారి పోరాట పట్టిన ను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తెలిపేటి వెంకటేశ్వర్ రెడ్డి బిర్సా ముండా చిత్రపటాన్ని వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు యు.శివ శంకర్, కె.గౌరీశ్రీ,వి.కామేశ్వరి, కె.వెంకటేశ్వరరావు, పేరం మహేష్, కొవ్వాసి బాలాంజలి, సిహెచ్. లక్ష్మి, విద్యార్థులు. తెలిపేటి వెంకటేశ్వర రెడ్డి, మడి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.